

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 8-11-2026 పేజీలు : 16

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్



10 పేజీలో...

ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయాలు



- బెల్లంపల్లిలో ప్రత్యేక అవుట్‌లెట్
ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, నవంబర్ 7 విజన్ ఆంధ్ర : ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయాల ప్రత్యేక అవుట్‌లెట్‌ను సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు.

అధికార పార్టీని అడ్డం పెట్టుకొని..టపాసులు విక్రయాల్లో నిలువు దోపిడీ



- నిబంధనలకు తుంగలో తొక్కుతూ ఉల్లంఘన పాల్పడుతున్నారు
- రిటెయిల్ షాప్ లో హోల్ సెల్ దందా....
- ఓ ఫంక్షన్ హాల్ లో జోరుగా విక్రయాలు
- అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు!
- తాసిల్దార్ పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర

11 లో...

గుడిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
ముగ్గురు మృతి

- స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలోని నేషనల్ హైవే-63పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును,ప్రమాదానికి గల కారణాలను, ఇప్పటివరకు సేకరించిన వివరాలను మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, పూర్తి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.

9 పేజీలో...

32 గల్ఫ్ మృతుల కుటుంబాలకు
రూ.1.60 కోట్ల ఎక్స్‌గ్రేషియా మంజూరి

7 పేజీలో...

- ఒక్కో గల్ఫ్ మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు
- కామారెడ్డి జిల్లాలో 15, నిజామాబాద్ జిల్లాలో 17 మందికి సాయం

నిజామాబాద్ నవంబర్07:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా పథకంలో భాగంగా మరో 32 మంది గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలకు మొత్తం రూ.1.60 కోట్ల ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

12 పేజీలో...

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి..

- రేగొండ మండలంలో రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,
- ప్రారంభోత్సవశీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

11 పేజీలో...



జంబి హనుమాన్ ఆలయంలో

అన్నప్రసాద వితరణ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) :భక్తి సేవ మానవత్వానికి ప్రతికగా ప్రతి శనివారం జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ డైరెక్టర్ దొండి రమణ అన్నారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ఆలయానికి విచ్చేసి భక్తులకు ప్రేమ అభిమానులతో అన్న ప్రసాదం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నదానం అనేది సర్వదానాల కన్న గొప్పదని ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం వారి ముఖంలో చిరునవ్వు చూడడం నిజమైన దైవ సేవ అని అన్నారు. ఈ పవిత్రమైన సేవ కార్యక్రమంలో భక్తులు దాతలు సేవాభావం కలిగి ప్రతి ఒక్కరు భాగస్వాములై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇట్టి కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ దాత తమ్మి శ్రీనివాస్ గారు మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి రఘునాథ్ గారు. మరియు చైర్మన్ రేగుల సత్యనారాయణ మిగతా డైరెక్టర్లు ఆలయ సిబ్బంది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పెరికిట్ ఉన్నత పాఠశాలలో రెండో విడత పాఠ్యపుస్తకాల పంపిణీ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ షపట్టణ లో పెర్కిట్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్ గారి సమక్షంలో ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ బండారి ప్రసాద్ గారు అరుణ్ గారు సృజన్ గారి ఆధ్వర్యంలో. పంపిణీ చేయడం జరిగింది. పాఠ్యపుస్తకాలను జాగ్రత్తగా ఉంచుకొని మంచి మార్కులు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు
అదేవిధంగా ఈరోజు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున దానికి విద్యార్థులను తయారు చేయడానికి వారిని ఇంటి వద్ద చదివించడానికి శ్రద్ధ చూపాలని సూచించారు
మరియు పదవ తరగతిలో అందరూ ఉత్తీర్ణత సాధించాలా అధిక మార్కులు సాధించాలా కృషి చేయాలని వారు కోరారు
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయాలు

- బెల్లంపల్లిలో ప్రత్యేక అవుట్‌లెట్ ప్రారంభించిన కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, నవంబర్ 7 విజన్ ఆంధ్ర : ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయాల ప్రత్యేక అవుట్‌లెట్‌ను సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ కృష్ణతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు అందుబాటు ధరల్లో బియ్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తనిఖీలకు వచ్చే అధికారులకు వ్యాపారులు సహకరించాలని కోరారు. అవుట్‌లెట్‌లో 26 కిలోల బస్తా బీపీటీ



కొత్త బియ్యం రూ.1,326, బీపీటీ పాత బియ్యం రూ.1,612, హెచ్‌ఎంటీ స్టీమ్ బియ్యం రూ.1,872, జై శ్రీరామ్ పాత బియ్యం రూ.2,028 చొప్పున విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. నిర్ణీత ధరలకు అనుగుణంగా నిబంధనల ప్రకారం విక్రయాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మటన్ దుకాణాలలో చనిపోయిన జీవాలను కోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం?

- మున్సిపాలిటీ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మటన్ దుకాణాలలో చనిపోయిన జీవాలను కోసి అమ్ముతున్నారని,దీని వల్ల ప్రజలు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి మటన్ దుకాణంలో మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.ఈ సందర్భంగా షాపుల్లో కోయడం నిషేధం ఉన్న దుకాణంలో మేకలను వధిస్తున్నారు.వెటర్నటి డాక్టర్ ముద్ర తప్పనిసరిగా ఉన్న వాటిని మాత్రమే మున్సిపాలిటీ గుర్తించిన కబేళాలోనే వధించాలని,ఆ ముద్ర ఉన్న మాంసాన్ని మాత్రమే అమ్మాలే చర్యలు తీసుకోవాలి.అనారోగ్య పాలైన, మరియు చనిపోయిన జీవాల మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.ఈ నిబంధనలు రాష్ట్రంలో ఉన్న ప్రతి మున్సిపాలిటీలో అమలు చేస్తున్నారని హుస్నాబాద్ లో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదు మున్సిపాలిటీ అధికారులు ఈ విషయంలో సమాధానం ప్రజలకు చెప్పాలని వెంటనే నిబంధనలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మూడు నెలలుగా కొత్త బస్టాండ్‌లోకి రాని బస్సులు

- ఎండకు ఎండి.. వానకు తడుస్తున్న ప్రయాణికులు

- అధికారుల నిర్లక్ష్యంపై ఎంసీపీఐయూ నాయకుల ఆగ్రహం

బెల్లంపల్లి నవంబర్ 7 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఏర్పడిన గుంత కారణంగా మూడు నెలలుగా బస్సులు లోపలికి రావడం లేదని, దీంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంసీపీఐయూ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ నాయకులు కొత్త బస్టాండ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ.. బస్టాండ్‌లో గుంత ఏర్పడటంతో బస్సులను లోపలికి రాకుండా నిలిపివేశారని తెలిపారు. మూడు నెలలు గడుస్తున్నా సమస్యను పరిష్కరించడంలో మంచిర్యాల, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్లు చొరవ చూపడం లేదని విమర్శించారు. బస్సుల కోసం ప్రయాణికులు, విద్యార్థులు ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

బస్టాండ్ సమస్యపై సింగరేణి మైనింగ్ అధికారులు సైతం పరిశీలన జరిపినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతు పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రజల ఇబ్బందులను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల బెల్లంపల్లి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.
ఇప్పటికైనా మంచిర్యాల, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్లు, జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి కొత్త బస్టాండ్‌లో మరమ్మతులు చేపట్టి బస్సులు లోపలికి రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




శివంపేట పాఠశాలలో ఘనంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫ్లాగ్ డే వేడుకలు

- విద్యార్థుల్లో సేవా దృక్పథం,

- దేశభక్తిని పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలకం

చౌటకూర్ నవంబర్ 07 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలం పరిధిలోని శివంపేట భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా... చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామంలో ఉన్న పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫ్లాగ్ డే' వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. వేదశ్రీ, స్కౌట్ మాస్టర్ కే. వీరేశం, గైడ్ కెప్టెన్ స్వప్నశ్రీతో పాటు 32 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం. వేదశ్రీ మాట్లాడుతూ.. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవా దృక్పథాన్ని, క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. సమాజ సేవతో పాటు దేశ సేవ పట్ల బాధ్యతను అలవర్చుకోవడానికి ఇవి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట: విజన్ ఆంధ్ర : సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి కి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా,దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అభిలషించారు.

అసంపూర్తి బ్రిడ్జితో ప్రజలకు అవస్థలు

రహదారి కోసం కౌన్సిలర్ శ్రమదానం



బెల్లంపల్లి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్‌లో కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి సరిగా లేక వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, గర్భిణులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై స్థానికుల నుంచి సమాచారం అందుకున్న 3వ వార్డు కౌన్సిలర్ బెడ్డల సౌజన్య, నాయకులు విజయ్ కుమార్ వెంటనే స్పందించారు.

ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకువచ్చి కల్వర్టు వద్ద పోయించి, స్థానికులు, ఆటో డ్రైవర్లతో కలిసి శ్రమదానం చేపట్టారు. మట్టిని చదును చేయించి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ నగర్ చౌరస్తా నుంచి రవీంద్రనగర్ వరకు సీసీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరై, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని కౌన్సిలర్ తెలిపారు. అయితే కాంట్రాక్టర్ కొంతమేర రోడ్డు నిర్మించి బ్రిడ్జి పనులను అసంపూర్తిగా వదిలేశారని పేర్కొన్నారు. దీంతో నిత్యం ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఆటోల చక్రాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. విద్యార్థులు, చిన్నారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి బ్రిడ్జి, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయించాలని బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ కోరారు. 3వ, 17వ వార్డుల ప్రజల రవాణా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సన్నద్ధం

– దుద్దెడలో శిక్షణ శిబిరాన్ని సందర్శించిన దేవి రవీందర్



కుకునూరుపల్లి నవంబర్ 07, విజన్ ఆంధ్ర : 36వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో పాల్గొనే సిద్దిపేట జిల్లా జట్టు క్రీడాకారులకు కొండపాక మండలం దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, స్థానిక సర్పంచ్ శివకుమార్‌తో కలిసి సందర్శించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ.. కబడ్డీ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మన సంప్రదాయ క్రీడ అని, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కబడ్డీని ప్రోత్సహిస్తున్న రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శివకుమార్, వారి బృందాన్ని అభినందించారు. నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సిద్దిపేట జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అసోసియేషన్ కోశాధికారి సత్యం, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చిన్న నర్సు, కరుణాకర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి రోషిలి కిషన్, కోచ్ సంపత్, పల్లె కరుణాకర్, వార్డు సభ్యుడు కందుగుల కరుణాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలపై చట్టబద్ధత బిల్లు లేదు జిఎస్టి లేదు?

– ఒక్కో దుకాణానికి లక్షల్లో వ్యాపారం జరుగుతున్న ప్రభుత్వ ఆదాయానికి గండి

– ఇప్పటికైనా అధికారులు బాణాసంచా విక్రయాలపై చట్టబద్ధత జిఎస్టిబిల్లుకై చర్యలు తీసుకోవాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా అధికారుల నుండి తాత్కాలిక అనుమతులతో బాణాసంచా దుకాణాలు స్థానిక స్థూపం వద్ద 20కి పైగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దుకాణదారులకు అనుమతులు ఉన్న నిబంధనలు భేకాతర్ చేస్తూ పాటించడం లేదని ప్రజల భద్రత గాలికి వదిలేసారని, లక్షల్లో వ్యాపారము జరుగుతున్న చట్టబద్ధత బిల్లులు ఇవ్వకుండా జీఎస్టీ కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి మాత్రం కండికొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది బాణసంచా కొనుగోలు చేసిన,ఒక్కో దుకాణానికి లక్షల్లో వ్యాపారం జరిగిన వినియోగదారులకు చట్టబద్ధంగా జీఎస్టీ బిల్లులు ఇవ్వలేదని జిఎస్టి లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈసారి అయినా అధికారులు స్పందించి వినియోగదారులు కొనుగోలు చేసిన బాణసంచా వస్తువుకు బిల్లులు ఇచ్చే విధంగా జిఎస్టి కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని,బిల్లులు ఇవ్వకుండా జిఎస్టి కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను వినియోగదారులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏది?

దీపావళి పండుగ సందర్భముగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బానసంచా దుకాణాలపై నిబంధనలు అమలు అవుతున్నాయా? ప్రజల భద్రతకు భరోసా ఏది? అనుమతులు లైసెన్సులతోనే బాణసంచా విక్రయాలు జరుగుతున్నాయా అన్న ఆరోపణలపై అధికారులు స్పందించేది ఎప్పుడని ప్రశ్న ప్రజలు లేవనేత్తుతున్నారు. హుస్నాబాద్ పట్టణంలో ప్రస్తుతం ఇవే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారుతున్నాయి.దసరా దీపావళి పండగల నేపథ్యంలో బాణాసంచా దుకాణాల విక్రయదారులు సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతులు అవసరమైన అనుమతులు పొందాలని పోలీసులు సూచిస్తున్నప్పటికీ పట్టణంలో కొందరు వ్యాపారులు నిబంధనలు పాటించకుండా,ఒక్కో దుకాణానికి మూడు మీటర్ల దూరం ప్రమాదాలు జరుగకుండా ఇసుక వాటర్ ట్యాంకర్ డ్రమ్ములు అందుబాటులో ఉండాలి. జనావాసాల మధ్య విక్రయాలు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు? బాణాసంచా విక్రయాలు, నిలువలు అగ్ని ప్రమాదాలకు దారి తీసే ప్రమాదం ఉన్నందున భద్రత నిబంధనలు పాటించడం అత్యంత కీలకమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌కు సన్మానం



బైంసా:నవంబర్ 07:విజన్ ఆంధ్ర. ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆశమొల్ల మోహన్‌కు బైంసాలో ఘనంగా సన్మానం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పలువురు ఆర్ఎంపీ వైద్యులు, సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ నాయకత్వంలో ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి జరగాలని ఆకాంక్షించారు. ఆర్ఎంపీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ అందించి, తగిన గుర్తింపు కల్పించేలా కృషి చేయాలని కోరారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు, సభ్యులకు ఆశమొల్ల మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎంపీల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు..

- బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

- బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ.. ధైర్యం, భరోసా



సదాశివపేట: విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధిత కుటుంబాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.

ఈ ఘటనపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూరారం గ్రామానికి వెళ్లి సంతోష్ కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

రాజకీయ కక్షలతో వ్యక్తిగత దాడులకు దిగడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి తప్ప, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియుముద్దీన్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, భిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.

డీఈవో చేతుల మీదుగా బహుమతులు అందుకున్న సిద్ధార్థ విద్యార్థులు



నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 7జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ లో జరిగిన జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు రాజు, నవీన్ కుమార్ ప్రదర్శించిన కెమో కూల్ ఫ్రిడ్జ్ తయారు చేసిన ఈ విద్యార్థులకు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి డీఈవో రమేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్, సతీష్ గౌడ్, ఆంజనేయులు, శ్రావణ్, భాగ్యశ్రీ, కిరణ్ కుమార్, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు



- సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటా

- రెండేళ్ల ప్రజాపాలనలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం

- హుస్నాబాద్ లో 545 ఇండ్లకు 94 మాత్రమే పూర్తి కావడంపై మున్సిపల్ కమిషనర్‌పై మంత్రి అసంతృప్తి

- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న వినతులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ప్రజల నుంచి అందుతున్న సమస్యలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు, విద్యుత్, విద్యుత్ స్తంభాలు, ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో తాను స్వయంగా పాల్గొంటానని తెలిపారు. గ్రామాల్లో భర్తను కోల్పోయిన మహిళలకు వితంతు పెన్షన్ 15 రోజుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత పదేళ్లలో గత ప్రభుత్వం పేదలకు ఎన్ని ఇళ్లు నిర్మించి ఇచ్చిందో ప్రజలు గమనించాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం రెండేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గానికి 5,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు.మొదటి విడతలో హుస్నాబాద్ పట్టణానికి 545 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 94 ఇళ్లు (17 శాతం) మాత్రమే పూర్తికావడంపై మున్సిపల్ కమిషనర్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి వార్డులో నిర్మాణాల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు.

నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు గ్రామ సర్పంచులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 1,427 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని, మరో 1,346 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉన్నాయని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి, గతంలో నిర్మాణాలు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న వారికి కూడా ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు.దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గంలో 2,728 ఇందిరమ్మ ఇళ్లలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అవసరాల కోసం స్థల సేకరణకు దరఖాస్తు చేసుకున్న వారికి స్థల కేటాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

జలసిరి, ఆయిల్‌పామ్ కార్యక్రమాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతిపత్రాల్లోని సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం, నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పట్టణంలోని 12వ వార్డులో గల ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వి రామ్మూర్తి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ తాసిల్దార్ లక్ష్మారెడ్డి ఎంపీడీవో సురేష్ తో పాటు ఏడు మండలాల ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

32 గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.1.60 కోట్ల ఎక్స్‌గ్రేషియా మంజూరి

- ఒక్కో గల్ఫ్ మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు

- కామారెడ్డి జిల్లాలో 15, నిజామాబాద్ జిల్లాలో 17 మందికి సాయం

నిజామాబాద్ నవంబర్07:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా పథకంలో భాగంగా మరో 32 మంది గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలకు మొత్తం రూ.1.60 కోట్ల ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ నెల 3వ తేదీన సాధారణ పరిపాలన (ఎస్ఆర్ఐ) శాఖ జారీ చేసిన జీఓ నెం.1603 ద్వారా ఈ ఆర్థిక సహాయానికి పరిపాలనా అనుమతి లభించింది. ఇందులో కామారెడ్డి జిల్లాకు చెందిన 15 మంది మృతుల కుటుంబాలకు రూ.75 లక్షలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన 17 మంది మృతుల కుటుంబాలకు రూ.85 లక్షలు మంజూరు చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.1 కోటి 60 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి, తెలంగాణకు చెందిన కార్మికులు బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాల్లో మరణించిన సందర్భంలో... వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది.

నవకాంతుల ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు

- నవకాంతుల ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు:

- నవంబర్ 8 న మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం

- లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుభాకాంక్షలు

మహబూబ్‌నగర్ : దీపావళి పండగను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల కుటుంబాలకు, జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గారు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 3,845 కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. రేపు జరుపుకోబోయే దీపావళి పండగ సందర్భంగా "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" పేరిట ఈ లబ్ధిదారుల ఇళ్లలో కొత్త వెలుగులు నిండబోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.

నూతన గృహాల్లో అడుగుపెట్టిన లబ్ధిదారుల కుటుంబాల జీవితాల్లో ఈ దీపావళి కాంతులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకాంక్షించారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం ఫోటోలు



ఇందిరమ్మ ప్రత్యేక యాప్ ద్వారా సాయంత్రం ప్రతి లబ్ధిదారు తమ సెల్ ఫోన్ లో ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తమ సంతోషాన్ని తెలుపాలని విజ్ఞప్తి చేశారు

పద్మశాలి సంఘం గేటు ధ్వంసం దుర్మార్గం

- సంఘం ఆస్తులపై దాడి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- వర్గల్ మండలం నాచారంలో పద్మశాలి సంఘం అత్యవసర సమావేశం

వర్గల్, 07 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలోని అఖిలభారత పద్మశాలి నిత్యాన్న సత్రసంఘం కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు పద్మశాలి సంఘం ప్రధాన గేటును ధ్వంసం చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, సంఘ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... సమాజంలో గౌరవప్రదంగా సాగుతున్న పద్మశాలి సంఘం భవనం జోలికి ఎవరు వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నాచారం పరిధిలోని అంతగిరిపల్లి, వేలూరు, నాచారం గ్రామాల్లో 30 ఏళ్ల క్రితం విక్రయించిన స్థలాలకు మళ్లీ వారసులు వచ్చి బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సదరు దుండగులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పద్మశాలీలందరూ విభేదాలు పక్కనబెట్టి ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది తలకుల రాజు, ట్రస్ట్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు దేవదాస్, గజ్వేల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు తలకొక్కల రాజేశం, గజ్వేల్ నియోజకవర్గం



లోని పద్మశాల సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు దండారి ఉత్సవాలు ప్రతీక

- తరతరాలుగా వస్తున్న ఆచారాలను యువత కొనసాగించడం అభినందనీయం

- గ్రామాల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే దండారి వేడుకలు

గాదిగూడ, అక్టోబర్ 07(విజన్ ఆంధ్ర): ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆదివాసీ సంప్రదాయాలను నేటి యువత కాపాడుతూ, ఉత్సాహంగా దండారి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.శనివారం గాదిగూడ మండలంలోని సాంగ్వి గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ రిత్విక్ సాయి కోట్టెతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సంప్రదాయ వేడుకలను తిలకించి ఆదివాసీ కళాకారులు, యువతతో ముచ్చటించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. దండారి ఉత్సవాలు ఆదివాసీల జీవన విధానానికి,సంస్కృతికి అద్దం పడతాయని తెలిపారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.దండారి ఉత్సవాలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, గ్రామ ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యత, సోదరభావం, పరస్పర ఆప్యాయతలను పెంపొందిస్తాయని వివరించారు.దండారి పండుగను ఎంతో నియమ నిష్ఠలతో, భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించడం విశేషమన్నారు. ఆదివాసీ కళలు, పాటలు, నృత్యాలు, వేషధారణలు, ఆచార వ్యవహారాలు గిరిజన సంస్కృతికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని చెప్పారు. ఆధునికత పెరుగుతున్న ప్రస్తుత తరుణంలోనూ యువత తమ మూలాలను మరచిపోకుండా పూర్వీకుల సంప్రదాయాలను కొనసాగించడం సంతోషకరమన్నారు.ఇలాంటి పండుగల ద్వారా గిరిజన సంస్కృతి, కళలు, సంప్రదాయాల గొప్పతనం సమాజానికి తెలియజేయడంతోపాటు, భావితరాల్లో వాటిపై అవగాహన, గౌరవం పెరుగుతాయని అన్నారు. ఆదివాసీ సంస్కృతి, వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. దండారి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎస్పీ



తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎస్సై శ్రీ సాయి,యునుష్ అక్బాని,సాంగ్వి సర్పంచ్ మాడావి సరస్వతి బాపూరావు, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు సంతోష్, పెందోర్ దీపక్,సంక్షేమ పరిషత్ నాయకులు ఆత్రం జాలిమ్ షా,విద్యార్థి సంఘం నాయకులు కోవ మహేష్,మరప గంగారాం, హరిదాస్,పెందోర్ మాధు కుంరా బాజీరావ్ టీచర్,తదితరులు పాల్గొన్నారు.



చౌటకూర్ మండల నూతన తహశీల్దార్‌గా విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ

చౌటకూర్ నవంబర్ 07 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల నూతన తహశీల్దార్‌గా విజయలక్ష్మి నియమితులయ్యారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆమెను, చౌటకూర్ తహశీల్దార్‌గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ మేరకు శనివారం నాడు విజయలక్ష్మి చౌటకూర్ తహశీల్దార్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

గతంలో చౌటకూర్ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన నామాల కిష్టయ్య గత ఆగస్టు నెలలో పదవీ విరమణ పొందడంతో, అప్పటి నుంచి అనుదీప్ ఇన్‌చార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా విజయలక్ష్మి నియామకంతో మండలానికి పూర్తిస్థాయి తహశీల్దార్ అందుబాటులోకి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రవీణ్ కుమార్, జీపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కుకునూరుపల్లి, నవంబర్ 07,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో తిప్పారం, బొబ్బాయిపల్లి, మాతపల్లి, మెదినీపూర్, కొనాయిపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందూరి ఐలయ్య,ఆయా గ్రామాల సర్పంచ్ లు ఆకుల భద్రప్ప, కన్నమైన సంపత్, బూర్గు మధుమోహన్, పిట్ల మంజుల, బచ్చలి శ్రీలత, ఏవో గోవిందరాజు, ఏపిఎం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాధు పీరిషత్ అధ్యక్షుడిగా

సోమయప్ప స్వామి ఎన్నిక

- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

మెదక్ /రేగోడ్ నవంబర్ 07(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షుడిగా శ్రీశ్రీశ్రీ సోమయప్ప స్వామి ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కాచిగూడ శ్యామ్ బాబా మందిరంలో వివిధ మఠాలు, పీఠాలకు చెందిన సాధు,సంతులు, స్వామీజీల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా చంద్రమౌళీశ్వర స్వామి,ఉపాధ్యక్షులుగా రఘోత్తమ స్వామి,వీర ధర్మజ స్వామి,ప్రధాన కార్యదర్శిగా శివానంద స్వామి,సహ కార్యదర్శిగా కృష్ణానంద బ్రహ్మచారి,కోశాధ్యక్షుడిగా మహాదేవ స్వామి ఎన్నికయ్యారు.హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల సమస్యల పరిష్కారం,ధార్మిక చైతన్య వ్యాప్తికి నూతన కార్యవర్గం కృషి చేయాలని వీహెచ్‌పీ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గం మూడేళ్లపాటు కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు పట్లోళ్ల శివాజీ రావు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సోమయప్ప తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడిగా



ఎన్నికైనందుకు తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర సమస్త భక్తులు సంతోషం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంరాయినోళ్ళ మచ్చందర్ రావు, రాధకిషన్ గుప్తా, పట్లోళ్ళ సంగారెడ్డి, సుంకే రమేష్, వెంకట్ రావు,సంతోష్ రావు,జంగం శివకుమార్ స్వామి తదితరులు ఉన్నారు.

బాలికల ఆరోగ్య భద్రతకు హెచ్‌పీవీ టీకా రక్షణ

- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకం: డాక్టర్ మౌనిక

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాటారం పరిధిలోని టిటిడబ్ల్యూఆర్ఈఎస్ పాఠశాలలో శనివారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు హెచ్‌పీవీ టీకా ప్రాధాన్యత, ప్రయోజనాలు, టీకాపై ఉన్న అపోహలు, వాస్తవాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 2006 సంవత్సరం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ టీకా అందుబాటులో ఉందని, అనేక దేశాల్లో విస్తృతంగా వినియోగిస్తున్నారని వివరించారు. ఈ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, సంతానోత్పత్తిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని స్పష్టం చేశారు. టీకా తీసుకోవడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు కలుగుతాయనే అపోహలను నమ్మవద్దని, ఇతర టీకాల మాదిరిగానే



స్వల్పకాలిక దుష్ప్రభావాలు మాత్రమే సాధారణంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన 14 ఏళ్ల బాలికలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్‌పీవీ టీకా ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బాలికలందరూ అపోహలను వీడి టీకాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్ అభినయ, ఏఎన్ఎం పద్మదేవి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి యూనియన్ అండగా నిలుస్తుంది

ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. హుస్సేన్..

బెల్లంపల్లి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, యూనియన్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కృషి చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. హుస్సేన్ తెలిపారు. శనివారం బెల్లంపల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన కలిశారు.

ఈ సందర్భంగా యూనియన్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్ మరణించిన సందర్భంలో బాధిత కుటుంబానికి యూనియన్ తరఫున రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆర్థిక భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఏఐ సాంకేతికతను వినియోగించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. ఫోటోగ్రాఫర్ల భవిష్యత్తు, ఉపాధి అవకాశాలు, యూనియన్ బలోపేతానికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కనుకయ్య గౌడ్,



ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న సుధాకర్, కుటుంబ భరోసా ఇన్‌చార్జి నూనె సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకునూరి రాజ్‌కుమార్, కార్యదర్శి రుకుం ప్రసాద్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఆకుల వేణు, మండల ప్రధాన కార్యదర్శి గజెల్లి రఘుతో పాటు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నేతలు

నిజామాబాద్ నవంబర్ 07:: (విజన్ ఆంధ్ర) దీపావళి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ మరియు కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాటి ని కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది . అలాగే అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ భుజంగరావు , మరో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ రాజారెడ్డి మరియు డిఆర్ఓ గీత ని కూడా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి నిరంజన్ గౌడ్ ఉపాధ్యక్షులు శివకుమార్ గౌడ్ జాఫర్ హుస్సేన్ అర్బన్ సెక్రెటరీ ఎన్ మారుతి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ముధోల్:07నవంబర్: (విజన్ ఆంధ్ర) : మండలంలోని విట్టోలి గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ సూచన మేరకు పశు సిబ్బంది, సర్పంచ్ కాలేవార్ రుచిత-దిగంబర్ చేతుల మీదుగా మూగజీవాలకు వ్యాధినిరోధక టీకాలను శనివారం వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ఉన్న మేకలు ఆవులు గేదెలకు రైతులు వీధిగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వచ్చి టీకాలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. పశువులకు ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. రైతులు నిర్లక్ష్యం చేయకుండా వేసుకోవాలని సూచించారు. టీకాల వల్ల పశువులు పాల ఉత్పత్తి, ఆకలి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



కెసిఆర్ అభిమానుల పాదయాత్ర

- ఎర్రవల్లి వరకు కొనసాగనున్న పాదయాత్ర

హత్నూర మండలం మాధుర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు ఉదయ్ కిరణ్, నర్సింలు శనివారం పాదయాత్రగా ఎర్రవల్లి కేసిఆర్ ఫామ్హౌస్ వరకు బయలుదేరి వెళ్లారు.దౌల్తాబాద్ లో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్,నరసింహులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మాజీ సీఎం కేసీఆర్ అనంతరం రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రాన్ని రెండు పర్యాయాలు సిఎం గా కొనసాగి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లినట్టు వారుతెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో రాష్ట్రం దుర్భరమైన స్థితికి చేరిందని ఆరోపించారు. ప్రస్తుతం ఎక్కడ చుసిన కరెంటు కష్టాలతో ఏ రైతును పలకరించిన కన్నీరే పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ పాదయాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి సన్నిధానం, నాచారం నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు రామచంద్ర రెడ్డి కోపరేట్ సొసైటీ డైరెక్టర్ కృష్ణ



యాదవ్ మాదుర సర్పంచ్ నవీన్ గౌడ్ హత్నూర మండల్ బిఆర్ఎస్ పార్టీ మాజీయువత విభాగం అధ్యక్షుడు ఎల్చాల మధు నాయకులు ఎండి ఇబ్రహీం రాము తదితరులు పాల్గొన్నారు...

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా నిండాలి

- గంప రవి కుమార్ గుప



దౌల్తాబాద్,నవంబర్ 7(విజన్ ఆంధ్ర): మండల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంప రవి కుమార్ గుప్త తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, ఐకమత్యం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని, చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గంప రవి గుప్త కోరారు. వ్యాపారులు, రైతులు, కార్మికులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఈ దీపావళి శుభప్రదంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

షిఫ్టెడ్ ఓటర్లకు వివరాల సవరణకు అవకాశం

ఈ నెల 21లోగా బీఎల్ఓలను సంప్రదించాలి- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ), ఈఆర్ఓ

బెల్లంపల్లి నవంబర్ 7 విజన్ ఆంధ్ర : ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా షిఫ్టెడ్ కేటగిరీలో నమోదైన ఓటర్లు తమ వివరాలను సరిచేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ), ఈఆర్ఓ తెలిపారు. గతంలో నిర్వహించిన సర్వేలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఓటర్లను గుర్తించి ఏఎస్డీ కేటగిరీలో నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అయితే షిఫ్టెడ్ కేటగిరీలో నమోదైన ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరణ చేసుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు వెల్లడించారు. బెల్లంపల్లి మండల పరిధిలోని సంబంధిత ఓటర్లు ఈ నెల 21వ తేదీలోగా తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓ) సంప్రదించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకోవాలని, ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు దండారి ఉత్సవాలు ప్రతిబింబం

- పూర్వీకుల వారసత్వాన్ని భావితరాలకు అందించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 7: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు దండారి ఉత్సవాలు ప్రతీకలుగా నిలుస్తాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. సత్నాల మండలం జంబుల్దరి గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆదివాసీ గిరిజనులతో కలిసి వేడుకల్లో సందడి చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన దండారి వేడుకలు, గుస్సాడీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిరిజన కళాకారులు తమదైన సంప్రదాయ వేషధారణలో డప్పుల మోతలు, నృత్యాలతో ఉత్సవాలకు మరింత శోభ తీసుకొచ్చారు. ఆదివాసీల సాంప్రదాయ కళారూపాలు, నృత్య ప్రదర్శనలను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించారు.

అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ఆదివాసీ సంస్కృతి ఎంతో ప్రాచీనమైనదని, మన పూర్వీకులు తరతరాలుగా అందించిన విలువైన సాంస్కృతిక వారసత్వమని అన్నారు. దండారి ఉత్సవాలు కేవలం వేడుకలు మాత్రమే కాదని, ఆదివాసీ సమాజ ఐక్యతకు, ఆచార వ్యవహారాలకు, జీవన విధానానికి అద్దం పట్టే గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు.

ప్రత్యేకించి గుస్సాడీ నృత్యం ఆదివాసీల ప్రత్యేకతను, వారి కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అద్భుతమైన కళారూపమని అన్నారు. ఆధునిక కాలంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ మన మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. మన పూర్వీకులు అందించిన ఆచారాలు, పండుగలు, కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

యువత తమ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, దండారి, గుస్సాడీ వంటి ప్రాచీన కళారూపాలను నేర్చుకొని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

జంబుల్దరి గ్రామంలో ఆదివాసీ సంప్రదాయాల నడుమ ఉత్సాహంగా సాగిన దండారి ఉత్సవాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకల్లో గ్రామస్తులు, ఆదివాసీ పెద్దలు, యువత, మహిళలు, గిరిజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు!

- కట్ట ప్రవీణ్ కుటుంబానికి 2 గుంటల స్థలం, ఇల్లు నష్టపరిహారం చెల్లించాలి

- హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలోనిరసన ధర్నా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7: పేదలకు ఇళ్లు నిర్మించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరోవైపు ఒక నిరుపేద ఎస్టీ ఎరుకలి కుటుంబాన్ని నిరాశ్రయులుగా చేసి రోడ్డుపాలు చేయడం అత్యంత దురదృష్టకరమని హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామానికి చెందిన బీజేపీ 1.వవార్డు సభ్యుడు కట్ట ప్రవీణ్ కుటుంబానికి చెందిన ఇంటిని రెవెన్యూ అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేయడంతో సుమారు రూ.8 లక్షల ఆస్తి



నష్టం వాటిల్లిందని, 12--13 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న కుటుంబాన్ని కనీస ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే నిరాశ్రయులుగా మార్చారని మండిపడ్డారు. ఈ ఘటనను నిరసిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయం ఎదుట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ కట్ట ప్రవీణ్ కుటుంబానికి తక్షణమే రెండు గుంటల స్థలం కేటాయించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కూల్చివేత వల్ల జరిగిన సుమారు రూ.8 లక్షల నష్టానికి తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి శాశ్వత పరిష్కారం లభించే వరకు తక్షణమే తాత్కాలిక నివాసం కల్పించాలని అధికారులను కోరారు. నిరుపేద గిరిజన కుటుంబాన్ని నిరాశ్రయులుగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం,బీజేపీ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్,రామంచ మహేందర్ రెడ్డి, జాలిగాం రమేష్,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ లకపతి,మోహన్ నాయక్, పైడిపల్లి పృథ్వీరాజ్,గొల్లపల్లి వీరాచారీ తదితరులు నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



లికుకునూరుపల్లి, నవంబర్ 07, విజన్ ఆంధ్ర:లి కుకునూరువల్లి మండల ప్రజలకు బీఆర్‌టీయూ మండల అధ్యక్షులు పేర్ల రమేష్ దీపావళి వండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని కోరారు.

రబీంద్ర పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

ముధోల్:07నవంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని శనివారం ముందస్తుగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు దీపాలంకరణలో కూర్చోవడంతో పలువురు ఆకట్టుకుంది. తరగతి గదుల్లో దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయా నికి దీపావళి ప్రతీక అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా, టపాసులకు దూరంగా ఉంటూ సురక్షితంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. వేడుకలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జోనల్ స్థాయి క్రీడా ఎంపికలు

పాల్గొన్న మంచిర్యాల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 14 డివిజన్ లోని ఎస్ ఆర్ కె ఎం నర్సింగ్ కాలేజ్ లో మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా ఎంపికలు మరియు టోర్నమెంట్ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలను వీక్షించి, వివిధ క్రీడా విభాగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్న విద్యార్థులను అభినందించారు. క్రీడాకారులతో ముచ్చటిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా తూముల నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఐకమత్య భావనను పెంపొందిస్తాయని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని విద్యార్థులు క్రీడారంగంలో మరింత ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని



ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ ,14 డివిజన్ అధ్యక్షులు కొల్లూరి సుధీర్ ,నాడెం వెంకటి ,బొలిశెట్టి తిరుపతి ,బొలిశెట్టి రమేష్ ,తదితరులు పాల్గొన్నారు..

పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

- దొమ్మాట పాఠశాలలో ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఎంఈఓ గజ్జల కనకరాజు

దౌల్తాబాద్,నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో చదువుకోవాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు సూచించారు. మండల పరిధిలోని దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి ప్రత్యేక తరగతులను శనివారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హిందీ సబ్జెక్టు బోధనను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని పేర్కొన్నారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకుని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవాలని సూచించారు. హిందీ జాతీయ భాషల్లో ఒకటని, ఆ భాషను చదవడం, రాయడం, మాట్లాడటంలో మంచి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగపడుతుందని వివరించారు.



హిందీ భాష మాట్లాడటంలో లేదా పాఠ్యాంశాల అవగాహనలో ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్, ఉపాధ్యాయులు మహాలక్ష్మి, మధురకవి, యాదగిరి, శ్రీధర్, రమేష్, సాగరిక, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు సన్నిధిలో శివాజీ సేన తెలంగాణ నూతన లోగో ఆవిష్కరణ



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి పవిత్ర సన్నిధిలో 'శివాజీ సేన తెలంగాణ' సంస్థ నూతన లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల వర్ధన్ రెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గోపాల్ బండ్రెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పసుపులేటి సురేష్‌లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ అనంతరం సంస్థ భవిష్యత్తు కార్యాచరణ, సంస్థ విస్తరణ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే సామాజిక, ధార్మిక కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధర్మ మార్గం, ఆయన ఆశయాలు, హిందూ ధర్మ పరిరక్షణ స్ఫూర్తితో సంస్థను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సమాజ హితం కోసం, ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్ద వంగర విజన్ ఆంధ్ర నవంబర్ 7 : పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామం బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ భరోసా కల్పిస్తున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పెద్దవంగర మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దవంగర మండలంలోని భావోజి తండా గ్రామంలో ఇటీవల మృతి చెందిన దారవత్ లచ్చిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి సంతాపం తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన గుంటుక సురేష్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరియు వీరి కుటుంబానికి రానున్న రోజులలో ఇందిరమ్మ ఇల్లు సహాయం చేస్తానని మాట ఇచ్చారు

అనంతరం చిట్యాల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన దండు హరీష్ ని, అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాక వెంకటేష్ ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా అవసరమైన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అనుకోని సంఘటనలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా ఉండటం తన బాధ్యత అని, బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు మృతి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్, హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలోని నేషనల్ హైవే-63పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును,ప్రమాదానికి గల కారణాలను, ఇప్పటివరకు సేకరించిన వివరాలను మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, పూర్తి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.

వివరాల్లోకి వెళితే... మంచిర్యాల వైపు నుంచి ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు లక్షెట్టిపేట వైపు వెళ్తున్నారు. గుడిపేట పెట్రోల్ పంపు సమీపంలో అదే దిశలో వెళ్తున్న టిప్పర్‌ను ఓవర్‌టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం టిప్పర్‌ను ఢీకొని రోడ్డుపై పడిపోయింది. ఈ సమయంలో టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా వాహనం నడపడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వారిపై నుంచి టిప్పర్ వెళ్లింది. ఈ ప్రమాదంలో సోహైల్ అఫ్రోజ్, మరో వ్యక్తి సంఘటనా స్థలంలోనే మృతి చెందగా,వేల్పుల సిద్దార్థ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ ఘటనలో మొత్తం ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై హాజీపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దీపావళి వేళ అప్రమత్తం.. టపాసుల వెలుగుల్లో ఆరోగ్యాన్ని మరిచిపోవద్దు: కేర్ వైద్యులు

- టపాసులతో కాలిన గాయాలు.. కంటి చూపునకు ముప్పు

- పొగతో ఆస్తమా, శ్వాసకోశ సమస్యలు తీవ్రం

- చిన్నారులు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలి

- ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తప్పనిసరి

హైదరాబాద్, నవంబర్ 7, 2026: దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే కాలిన గాయాలు, కంటి సమస్యలతో పాటు శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని కేర్ హాస్పిటల్స్ వైద్యులు హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, ఆస్తమా, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన ప్రథమ చికిత్స అందించకపోవడం, ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయడం వల్ల సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

టపాసులు కాల్చేవారికే కాదు.. పక్కన ఉన్నవారికీ ప్రమాదమే

టపాసుల వల్ల చేతులు, ముఖం, కళ్లకు తీవ్ర గాయాలయ్యే అవకాశం ఉందని లికేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్, అత్యవసర వైద్య విభాగాధిపతి డాక్టర్ పి. శివకుమార్‌లి తెలిపారు. టపాసులు కాల్చేవారితో పాటు సమీపంలో నిలబడినవారు, ముఖ్యంగా చిన్నారులు కూడా నిప్పురవ్వలు, పేలుడు పదార్థాల కారణంగా గాయపడవచ్చని వివరించారు.

టపాసులను బహిరంగ ప్రదేశాల్లోనే కాల్చాలని, వాటికి తగిన దూరంలో ఉండాలని సూచించారు. చిన్నారులను పెద్దల పర్యవేక్షణ లేకుండా టపాసులు కాల్చేందుకు అనుమతించకూడదన్నారు. సింథటిక్, వదులుగా ఉండే దుస్తులకు బదులుగా కాటన్ దుస్తులు ధరించడం మంచిదని చెప్పారు. ఒకసారి వెలిగించినా పేలని టపాసుల దగ్గరకు వెంటనే వెళ్లడం, మళ్లీ వెలిగించేందుకు ప్రయత్నించడం ప్రమాదకరమని హెచ్చరించారు.

కాలిన గాయాలపై టూత్‌పేస్ట్, నూనె రాయొద్దు

టపాసుల వల్ల కాలిన గాయాలైతే వెంటనే చల్లటి పారే నీటిలో సుమారు 20 నిమిషాల పాటు గాయపడిన భాగాన్ని ఉంచాలని డాక్టర్ శివకుమార్ సూచించారు. గాయాలపై ఐస్, టూత్‌పేస్ట్, నూనె, పసుపు వంటి వాటిని రాయకూడదన్నారు. వీటివల్ల గాయం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాలిన చోట ఏర్పడిన బొబ్బలను పగులగొట్టకూడదని, శుభ్రమైన, గాయానికి అంటుకోని డ్రెస్సింగ్‌తో వదులుగా కప్పాలని సూచించారు.

"కాలిన గాయం మొదట చిన్నదిగా కనిపించినా లోపలి కణజాలం తీవ్రంగా దెబ్బతిని ఉండవచ్చు. ప్రమాదం జరిగిన వెంటనే అందించే ప్రథమ చికిత్స ఎంతో కీలకం. ముఖ్యంగా చేతులు, ముఖంపై గాయాలు, లోతైన కాలిన గాయాల విషయంలో ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి" అని డాక్టర్ శివకుమార్ వివరించారు.

కంటికి గాయమైతే నిర్లక్ష్యం వద్దు

టపాసుల నుంచి వెలువడే నిప్పురవ్వలు, చిన్నచిన్న పేలుడు పదార్థాలు కంటికి తగిలితే చూపు దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు. కంటికి గాయమైనప్పుడు రుద్దడం, ఒత్తిడి చేయడం, లోపలికి చొచ్చుకుపోయిన పదార్థాలను స్వయంగా తొలగించేందుకు ప్రయత్నించడం చేయకూడదన్నారు. వైద్యుల సలహా లేకుండా కంటి చుక్కల మందులు వాడకూడదని సూచించారు. కంటినొప్పి, రక్తస్రావం, చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

టపాసుల పొగతో ఊపిరితిత్తులకు ముప్పు

టపాసుల నుంచి వెలువడే సూక్ష్మ ధూళికణాలు, హానికర వాయువులు శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయని లికేర్ హాస్పిటల్స్ మలక్‌పేట సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ ప్రసాద్‌లి వివరించారు. ఈ సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల లోతైన భాగాల వరకు చేరి శ్వాసనాళాల్లో మంట, చికాకు కలిగిస్తాయని తెలిపారు. దీనివల్ల దగ్గు, ఆయాసం, ఛాతీలో బిగుతు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తవచ్చన్నారు.

ముఖ్యంగా ఆస్తమా, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) వంటి వ్యాధులతో బాధపడేవారిలో టపాసుల పొగ కారణంగా సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నారుల ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి దశలో ఉండటం, వృద్ధుల్లో ఊపిరితిత్తుల పనితీరు తగ్గే అవకాశం ఉండటంతో వీరు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి కూడా అధిక వాయు కాలుష్యం అదనపు ముప్పుగా మారవచ్చని తెలిపారు.

"ఆస్తమా, సీఓపీడీ బాధితులకు టపాసుల పొగ వల్ల ఒక్కసారిగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పెరగవచ్చు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. ఇన్‌హేలర్లను అందుబాటులో ఉంచుకోవాలి. ఆయాసం పెరగడం, శ్వాస తీసుకునేటప్పుడు ఈలలాంటి శబ్దం రావడం, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు" అని వైద్యులు హెచ్చరించారు.

పొగ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లొద్దు

వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగడాన్ని తగ్గించాలని డాక్...

కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో జేఏసీ నాయకుల భేటీ:

- ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రితో చర్చించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,

- సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 7 (విజన్ ఆంధ్ర బ్యూరో):

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలు, స్థానిక అభివృద్ధికి సంబంధించిన అంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రితో చర్చించారు.

నియోజకవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు:

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి , ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి , కూకట్‌పల్లి నియోజకవర్గ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు , కూకట్‌పల్లి క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ మేకల మైఖేల్ , కూకట్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసుక శ్రీనివాస్ రెడ్డి , మాజీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పెసరి విట్టల్ రెడ్డి , అల్లాపూర్ సీనియర్ నాయకులు సుంకన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాజశేఖర్ రెడ్డి , అల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

మండల వార్డ్ నెంబర్ల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

= మండల అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్ ఎన్నిక

= ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పున్నం రాము

= గౌరవ అధ్యక్షులుగా అశ్వాల మాధవి బాల్‌రాజ్

= జిల్లా ఇన్‌చార్జి గ్యార సురేష్, కో-ఇన్‌చార్జి దన్నె మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్నిక



ఇబ్రహీంపట్నం,నవంబర్ 7(విజన్ ఆంధ్ర): రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని సర్పంచ్ ఫంక్షన్ హాల్‌లో నూతన వార్డ్ నెంబర్ల ఫోరం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి గ్యార సురేష్, కో-ఇన్‌చార్జి దన్నె మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మండలంలోని వార్డు సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జిగా పున్నం రామును, మంచాల మండల వార్డ్ నెంబర్ల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్‌ను, గౌరవ అధ్యక్షులుగా అశ్వాల మాధవి బాల్‌రాజ్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిన్నె మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జెంగే రాజేష్, పాక జంగయ్య, నాంపల్లి ధనలక్ష్మి శ్రీనివాస్, ఉదయగిరి శివ, జాట్రోత్ హీరానాయక్‌లను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శులుగా ఏర్పుల శ్రావణ్ కుమార్, పందిరి శేఖర్‌లను ఎన్నుకున్నారు.

మండల కార్యదర్శులుగా కందుకూరి జంగయ్య, ఎండీ ఇమ్రాన్, మిద్దె నవీన్, మందుల మాధవిలను ఎంపిక చేశారు. మిగతా కార్యవర్గ సభ్యుల వివరాలను ఇతర వార్డు సభ్యుల సమక్షంలో ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మండలంలోని వార్డు సభ్యుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఫోరం కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 :దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందాన్ని, సంతోషాన్ని, సిరిసంపదలను నింపాలని రాష్ట్ర రవాణా మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను రాష్ట్ర ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మంత్రి కోరారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సరికొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.పండుగ వేడుకలను ఆనందంగా జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకోవాలని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్: సీఎం రేవంత్ రెడ్డి

- కొడంగల్‌ను గొప్ప పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడం నా బాధ్యత, నా కల..

- 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ -

- కొడంగల్ రేడియల్ రోడ్ పూర్తి.. కేవలం 70 నిమిషాల్లో కొడంగల్..

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 7 (విజన్ ఆంధ్ర): కొడంగల్‌ను గొప్ప పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాదు, తన కల అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. “కొడంగల్ తోనే నా గుర్తింపు, ఆత్మ గౌరవం” అంటూ సీఎం చేసిన వ్యాఖ్యకు పారిశ్రామికవేత్తల నుంచి పెద్ద ఎత్తున చప్పట్లు వచ్చాయి. కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (=ూ=జు) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధితో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని, భావితరాల భవిష్యత్తు మారుతుందని సీఎం అన్నారు. 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని, విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

వంద మంది పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి.. అన్ని రంగాల ప్రతినిధులు..

ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్‌టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. పారిశ్రామికవేత్తలు తమ అభిప్రాయాలు, సూచనలు, పెట్టుబడి ప్రణాళికలను సీఎంతో పంచుకున్నారు.

=ూ=జు తో పాటు ఛీూ=×, ఽన=×ఎజు, =×ూజు హబ్‌లు కూడా ప్రారంభం..

=ూ=జు ఇండస్ట్రియల్ హబ్‌తో పాటు ఛీూ=× (ఛీ×ఓషశీతీన శీట ూజూజూఖతీవశ్రీ =ఘుఽఅఅవం౦ ఉ ×అటతీఖర్‌తీబఖీబతీవ) పార్క్, ఽన=×ఎజు హబ్, =×ూజు (=వస్త్రఅశీఖ్ఘుశ్రీ ×అఽబర్‌తీఅవం ఉ రాఖ్ఘుశ్రీశ్రీ జుఱ్‌వతీజూతీఅంవం) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ఆవిష్కరించారు. దీంతో కొడంగల్‌లో ఒకేసారి నాలుగు పారిశ్రామిక హబ్‌లు అందుబాటులోకి వచ్చాయి.

చిన్న, మధ్య తరహా పరిశ్రమల నుంచి భారీ పరిశ్రమల వరకు, అపారెల్ నుంచి ఏరోస్పేస్ వరకు అన్ని రంగాలకు కొడంగల్‌లో అవకాశం కల్పించడమే లక్ష్యమని సీఎం చెప్పారు.

కేవలం 70 నిమిషాల్లో కొడంగల్.. విదేశీ సంస్థల చూపు కొడంగల్ వైపు..

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ హబ్‌లో నిర్మాణాలు చేపడుతుండడం, మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు.

రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమిషాల్లో కొడంగల్ చేరుకునే అవకాశం ఉంటుందని, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముందు మొదటిగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఎంత దూరంలో ఉందో చూస్తారని వివరించారు. ఆ లెక్కన కొడంగల్ విదేశీ పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రదేశమని అన్నారు.

రానున్న కాలంలో చందన్‌వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుంటాయని, ఈ మొత్తం బెల్ట్ తెలంగాణకు కొత్త పారిశ్రామిక ముఖచిత్రంగా మారుతుందని చెప్పారు.

భావితరాలకు ఉద్యోగాలతో పాటు విద్య.. 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్..

భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ రూపుదిద్దుకుంటోందని సీఎం తెలిపారు. కేవలం పరిశ్రమలే కాదు, పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యం కలిగిన మానవ వనరులను కూడా ఇక్కడే తయారు చేస్తామని చెప్పారు.

ఇదే సందర్భంలో =ూ=జు ఎడ్యుకేషన్ హబ్‌తో పాటు =ూ=జు ఇండస్ట్రియల్ హబ్‌ను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని, చదువు – ఉద్యోగం – ఉపాధి అన్నీ ఒకే చోట లభించేలా కొడంగల్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు.

కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీకి దగ్గర.. వ్యూహాత్మక ప్రాంతం..

కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తక్కువ దూరంలో ఉండడం విశేషమని తెలిపారు. మూడు రాష్ట్రాలకు కనెక్టివిటీ ఉండడం వల్ల ఇక్కడి నుంచి ఉత్పత్తులను దేశంలోని ఏ మూలకైనా సులభంగా తరలించవచ్చని చెప్పారు.

పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అధికారులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు. పె...



మాణిక్యపురం గ్రామంలో దూడలకు ఘనంగా నట్టల నివారణ కార్యక్రమం

లింగాల గణపురం నవంబర్ 7 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని మాణిక్యపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడలకు ఉచిత నట్టల నివారణ (ణవ–ఽశీతీఎఅఅస్త్ర) కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీ చౌదరిపల్లి విజయ భాస్కర్, విజయ డైరీ చైర్మన్ శ్రీ శివ మరియు విజయ డైరీ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డా. జితేందర్ మాట్లాడుతూ... పాడి రైతులు తమ దూడలకు క్రమం తప్పకుండా నిర్ణీత వ్యవధిలో నట్టల నివారణ మందులు అందించాలని సూచించారు. నట్టల నివారణ ద్వారా దూడలలో రోగ నిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యవంతంగా, దృఢంగా ఎదుగుతాయని, తద్వారా భవిష్యత్తులో మంచి పాల ఉత్పాదకత సాధించవచ్చని ఆయన తెలిపారు.

"ఆరోగ్యవంతమైన దూడలే -- అభివృద్ధి చెందిన పాడి పరిశ్రమకు మూలాధారం" అని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీ పి. అనిల్ కుమార్ (ఎహా), గోపాలమిత్ర నాగరాజుతో పాటు గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి..

రేగొండ మండలంలో రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవశీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,నవంబర్ 07 (విజన్ ఆంధ్ర)మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రేగొండ మండలం కొత్తపల్లి,(బి) గ్రామంలో మహిళా సమక్య భవనానికి,దుంపిల్ల పల్లి గ్రామంలో మహిళా సమక్య,అంగన్వాడీ,భవననిర్మాణానానికి,శంకుస్థాపన చేశారు. గుడేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంబించారు.

గ్రామాల్లో సుమారు రూ.50 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.మహిళ సంఘ నాయకులు తమ తమ సమస్యలు



పరిష్కరించుకునేందుకు సొంత భవనాలు నిర్మించుటకు శంకుస్థాపనలు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పున్నం రవి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ గుటోజు కిష్టయ్య,కొత్తపల్లి సర్పంచ్ భూతం రజిత రమేష్,దుంపిల్ల పల్లి సర్పంచ్ బానోతు రాజ్ నాయక్,గుడేపల్లి సర్పంచ్ కొలుగూరి రాజేశ్వర్ రావు,పి ఏ సీ ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా నాయకులు మైసా బిక్షపతి, బాయిని వినోద్,బానోతు రవీందర్ ,ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

తపాలపూర్ మాజీ సర్పంచ్ కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

జన్నారం, నవంబర్ 07 ?విజన్ ఆంధ్ర) : తపాలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ను మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ పరామర్శించారు.



జన్నారం మండలంలోని తపాలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నైనాల తిరుపతికి 15 రోజుల క్రితం పాము కాటు వేయగా, చికిత్స చేయించుకుని ఇం టి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసు కున్న ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా శ్యామ్ నాయక్ శనివారం రోజున ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట జన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ తదితరులు ఉన్నారు.

అధికార పార్టీని అడ్డం పెట్టుకొని..టపాసులు విక్రయాల్లో నిలువు దోపిడీ

- నిబంధనలకు తుంగలో తొక్కుతూ ఉల్లంఘన పాల్పడుతున్నారు
- రిటెయిల్ షాప్ లో హోల్ సెల్ దందా....
- ఓ ఫంక్షన్ హాల్ లో జోరుగా విక్రయాలు
- అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు!
- తాసిల్దార్ పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర



సంగారెడ్డి డిస్క్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : అధికార పార్టీని అడ్డం పెట్టుకొని.. ఓ ఫంక్షన్ హాల్లో విచ్చలవిడిగా టపాకుల దుకాణాల పేరిట వ్యాపారులు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. గత ఏడాది ఇదే అగ్ని ప్రమాదం జరిగిన చర్యలు మాత్రం శూన్యం

రెవెన్యూ పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతుంది.అధికారుల అండదండలతో కొనుగోలుదారులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. కోట్లల్లో వ్యాపారం జరుగుతున్న ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ డిపార్ట్మెంట్కు ఆదాయాన్ని తక్కువగా చూపిస్తూ ప్రభుత్వానికి ఆదాయానికి కొట్టడం జరుగుతుంది జోగిపేట సమీపంలో సంగుపేట వద్ద కొన్ని సంవత్సరాలు గా హోల్ సెల్ పేరిట వ్యాపారం చేస్తున్నారు. కేవలం వారం రోజుల దందా అనే సాకుతో నెలల తరబడి కోట్ల రూపాయలు వ్యాపారము కొనసాగిస్తున్న అధికారులు ఏమి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆంతే కాదు కోట్లల్లో వ్యాపారం సాగుతుంది కాబట్టి అధికారులకు పెద్ద మొతంలో ముడుపులు అందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే ఫైర్ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ టపాకాయల వ్యాపారులకు మాత్రం ఏ వ్యాపారంలో ఏడాది పాటు కష్టపడినా లేని లాభాలను కేవలం వీరు వారం రోజుల్లో సంపాదిస్తున్నారు అంటే అతిషయోక్తి కాదు. హోల్ సెల్ వ్యాపారియే తన కొడుకు పేరిట రిటెయిల్ షాప్ పర్మిషన్ తీసుకుని పక్కనే గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హోల్ సెల్ వ్యాపారం చేస్తున్నాడు ఈ ఫంక్షన్ హాల్లో ఎలాంటి ఫైట్ సేఫ్టీ వాటర్ సేఫ్టీ గాని లేదు ఓన్లీ ఈ ఫంక్షన్ హాల్ కు ఆ ఫంక్షన్ హాల్ లో చేసే ఫంక్షన్కు సరిపోయినంతనే ఫైట్ సేఫ్టీ వాటర్ సేఫ్టీ ఉంది ఏదేచాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు . కేవలం 100 కేజీల అనుమతి వున్న ఆ షాప్ లో కోట్లల్లో విక్రయిస్తున్నారు హోల్ సెల్ వ్యాపారానికి కేవలం 300 కేజీల టపాకాయలు అమ్మడానికి అనుమతి ఉండగా గత నెల రోజులుగా కోట్లల్లో వ్యాపారం చేశాడు. కొన్ని టన్నులు టపాకులు విక్రాయించాడు. ప్రతి రోజు వందల వాహనాలు 161 జాతీయ రహదారి పైన కొన్ని వందల వాహనాలు నిలిపి ట్రాపిక్ కు అంతరాయం కల్పిస్తున్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలలు లేవు గత నెల రోజులా నుండి పటాకులు కొనుగోలు చేస్తున్నారు. మరి అధికారులకు ఈ కొనుగోళ్లు కనిపించటం లేదా అంటూ రిటెయిల్ వ్యాపారులే ప్రశ్నిస్తున్నారు. మరికొన్ని దుకాణాలు లక్షల్లో అనుమతులు లేకుండా నడుపుతున్నారు.ఈ విధంగా ప్రభుత్వ అదయానికి టపాకాయల సేల్స్ విక్రయలలో లక్షలలో రాబడిని ఎగ్గొడుతున్నారు. నిబంధనలకు పాటించకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారి పైన చర్యలు తీసుకోవాలి ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపైన వెంటనే పై అధికారులు స్పందించి ఈ వ్యాపార వేత పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కొనుగోలుదారులు,

వేడుకుంటున్నారు

జోగిపేట ఫైర్ ఆఫీసర్

ఈ విషయంపై వివరణ కోరగా శ్రీనివాస్ గౌడ్ టపాకాల వ్యాపారానికి 100 కిలోలు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు ఫంక్షన్ లో నిర్వహించే దానికి రెవిన్యూ పోలీస్ యంత్రాంగమే చూసుకోవాలని ఆయన తెలిపారు

తాసిల్దారు వివరణ

ఈ విషయంపై తాసిల్దార్ మధుకర్ రెడ్డి ప్రైవేట్ ఫంక్షన్ హాల్ టపాకాయలు విక్రయించే ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విచ్చలవిడిగా జరుగుతున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని టపాకాయల విక్రయ దార్లతో మాట్లాడి ప్రజలకు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు

వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించాలి

- సర్పంచ్ సుతారి సుమలత వినయ్

జన్నారం, నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) : రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని సర్పంచ్ సుతారి సుమలత వినయ్ అన్నారు.శనివారంరోజున జన్నారం మండలంలోని చింతగూడ గ్రామ రైతువేదికలో ఉద్యానవనశాఖ అద్వర్యంలో ఆయిల్ ఫామ్ లో, ఉద్యాన పంటలో ఎల్ నినో ప్రభావం, నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్ సుమలత వినయ్ పాల్గొని ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం మూలంగా భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తద్వారా వాతావరణ పరిస్థుతులు మారుతాయని రైతులకు నష్టం జర గకుండా ఉండడానికి వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలను రైతులు పాటించి లబ్ది పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న, కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త మహేష్, సాద్వి ఉద్యానవన అధికారిని సహజ, ప్యాక్స్ చైర్మెన్ నాసాని రాజన్న, అధికారు లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

- మంత్రులను కలిసిన మామిడ్యాల గ్రామ ప్రతినిధులు

- పెండింగ్ పరిహారం, ఇళ్ల స్థలాల కేటాయింపుపై వినతి

- ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం

- మల్లన్న సాగర్, కొండపోచమ్మ బాధితులకు త్వరలోనే న్యాయం

- మంత్రులు వివేక్, దామోదర్ రాజనర్సింహా హామీ





గజ్వేల్ నియోజకవర్గం, 07 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా, ములుగు మండలం, మామిడ్యాల గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వల్ల ప్రభావితమైన ముంపు గ్రామాల ప్రజల సమస్యలను వారు మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మామిడ్యాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రులతో కూలంకషంగా చర్చించారు. కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో భూములు, ఇళ్లు కోల్పోయిన మామిడ్యాల గ్రామస్తులు తీవ్రంగా నష్టపోయారని వారు వివరించారు. ఎంతో కాలం గడుస్తున్నా చాలామంది నిర్వాసితులకు ఇంకా నష్టపరిహారం అందలేదని, అలాగే ఇంటి స్థలాలు కేటాయించే విషయంలోనూ పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని మంత్రులకు తెలిపారు. బాధితులకు వెంటనే న్యాయమైన పరిహారం, ఇళ్ల స్థలాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చూస్తుందని, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ నిర్వాసితులు, మల్లన్న సాగర్ నిర్వాసితులు అయ్యతుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, ఉమారెడ్డి, అశోక్, దాచారం బాల్ నర్స్, మల్లంపల్లి స్వామి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి బ్లాక్ లో మొదటి అంతస్తు స్లాబ్ రెండు రోజులు వేయడం జరుగుతుందనీ, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణంలో జాప్యం చేయకుండా నిర్ణిత కాల వ్యవధిలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ మరియు కాంటాక్టర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గ మండలాలతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సైతం ఈ ఆస్పత్రి కేంద్రంగా ఉంటుందని వారందరి మెరుగైన వైద్యం అందించడం కోసం 250 పడకల ఆసుపత్రి నిర్మాణ చేపట్టినట్లు,త్వరగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ రామ్మూర్తి, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, ఆసుపత్రి సూపర్డెంట్ రవేష్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.



సున్నం చెరువు పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేస్తాం:

సున్నం చెరువు పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేస్తాం: టి పి సి ఉపాధ్యక్షులు బండి రమేష్,



నవంబర్ 7 (వేడ్చల్ మల్కాజిగిరి జిల్లా): కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని సున్నం చెరువు అభివృద్ధి పనులను గాయత్రి నగర్ డివిజన్ అధ్యక్షులు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ చెరువును కబ్జాదారులు సగానికి పైగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు, వీటిని తొలగించి చెరువును రాష్ట్ర ప్రభుత్వం సర్వాంగ సుందరంగా హైదరాబాద్ అధ్వర్యంలో అభివృద్ధి చేస్తోంది ఈ చెరువు పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేస్తావని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న పనులను రమేష్ పరిశీలించారు. జరుగుతున్న పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సున్నం చెరువు అభివృద్ధి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రెస్టీజియస్ గా తీసుకుందన్నారు వాకింగ్ ట్రాక్ సెక్యూరిటీ గ్రీనరీ తదితర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో కబ్జాలను తొలగించి వాటిని పునరుద్ధరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇకపై హైదరా బాద్ చెరువుల్లో కబ్జాలు చేసే పరిస్థితి ఉండదన్నారు. అదేవిధంగా గాయత్రి నగర్ నుంచి వంద ఫీట్ల రోడ్డుకు కనెక్టివిటీ రోడ్డును ఏర్పాటు చేయాలన్న స్థానికుల కోరికను మన్నించి స్థానిక రహదారిని అభివృద్ధి చేస్తామన్నారు. ఏం సి చైర్మన్ పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా ,క్రాంతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం ,కనకయ్య, నరసింహ ,రంగమోహన్, బర్కతలి,ప్రకాష్ ముదిరాజ్ ,నజీర్ ,లడ్డు, అడ్వాని అనిల్, రమణ, రవి ,పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్థలాన్ని ఇతరులకు ఎలా కేటాయిస్తారు?

- ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారంటూ నిర్వాసితుల ఆందోళన

గజ్వేల్ నియోజకవర్గం, 07 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో హనుమాన్ ఆలయ స్థలం వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముంపు గ్రామాల నుంచి పునరావాసం పొందిన ప్రజల ఆధ్యాత్మిక అవసరాల కోసం గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన హనుమాన్ ఆలయ స్థలాన్ని బైలంపూర్ (తానేదార్ పల్లి) ప్రాంతానికి చెందిన కొందరు ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వందలాది కుటుంబాల విశ్వాసంతో ముడిపడి ఉన్న ఆలయ స్థలాన్ని ఇతరులకు ఎలా కేటాయిస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. రిజర్వాయర్ ముంపు కారణంగా తానేదార్ పల్లి తండా గ్రామాల నుంచి ఆర్అండ్ఆర్ కాలనీకి తరలివచ్చిన నిర్వాసితుల కోసం గతంలో హనుమాన్, ఎల్లమ్మ, దుర్గమ్మ ఆలయాల నిర్మాణానికి అధికారులు స్థలాలు కేటాయించారు. ఆలయాల నిర్మాణం కోసం పెద్ద ఆలయాలకు రూ.8 లక్షలు, చిన్న ఆలయాలకు రూ.2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్ల ద్వారా పనులు కూడా ప్రారంభించారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం నిధుల విడుదల నిలిచిపోవడంతో ఆలయ నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఐదేళ్లుగా తమ ఇష్టదైవాల ఆలయాలు పూర్తవుతాయని ఎదురుచూస్తున్న నిర్వాసితులకు తాజాగా స్థల వివాదం ఎదురుకావడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంఆర్ఓ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే హనుమాన్ ఆలయానికి కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 400 మంది ప్రజల ఆరాధన కోసం కేటాయించిన స్థలంపై ఇతరులకు హక్కులు కల్పించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకున్నారని అధికారులను నిలదీస్తున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని కాలనీవాసులు కోరుతున్నారు. హనుమాన్ ఆలయం కోసం కేటాయించిన స్థలాన్ని తిరిగి కాలనీవాసులకు అప్పగించాలని, జరిగినట్లు ఆరోపిస్తున్న రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపి అవకతవకలు తేలితే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా మధ్యలో నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి తమ ఆధ్యాత్మిక అవసరాలను తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల విశ్వాసానికి సంబంధించిన ఆలయ స్థల వివాదంపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి

భర్తను అతిదారుణంగా నరికిచంపిన భార్య

-కేసు వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

భూపాలపల్లి నవంబర్ 07 (విజన్ ఆంధ్ర) వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ భార్య తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసిన ఉదంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వెలుగుచూసింది. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సంపత్ రావు ఈ హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపల్లికి చెందిన అజ్మీర చందు (36) హత్యపై ఆయన సోదరుడు అజ్మీర రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో చందు భార్య పావని, అదే గ్రామానికి చెందిన ఆమె వరుసకు మామ అయ్యే సంతోష్ కలిసి ఈ హత్యకు పాల్పడినట్లు గుర్తించారు.

చందు, పావని దంపతుల మధ్య తరచూ చిన్నపాటి గొడవలు జరుగుతుండేవి. ఈ విషయాలను పావని సంతోష్‌తో పంచుకునే క్రమంలో వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ



విషయం భర్త చందుకు తెలియడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగి, చందు పావనిపై దాడి చేయగా ఆమెకు గాయాలయ్యాయి. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పావని సంతోష్‌కు ఫోన్ చేసి, చందును హతమార్చి తమ దారి సుగమం చేసుకోవాలని, లేదంటే ఇద్దరికీ ఇబ్బందులు తప్పవని తెలిపింది. అనంతరం ఇద్దరూ కలిసి చందును అంతమొందించాలని పథకం పన్నారు.

దారుణంగా హత్య.. ఎడ్లబండిపై మృతదేహం తరలింపు:

గురువారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న చందుపై సంతోష్ గొడ్డలితో తలపై దారుణంగా దాడి చేశాడు. చందు కేకలు వేయకుండా పావని అతడి నోట్లో గుడ్డలు కుక్కింది. తీవ్ర గాయాలైన చందు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితులిద్దరూ కలిసి మృతదేహాన్ని ఒక గోనె సంచిలో మూటకట్టి, ఎడ్లబండిపై గొల్లబుద్ధారం గ్రామ శివారుకు తీసుకెళ్లి పడేశారు. మృతదేహాన్ని తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో ఓ వ్యక్తి బండిలో ఉన్నదేమిటని, వేటమాంసమా అని ప్రశ్నించగా.. నిందితులు సమాధానం దాటవేసి వెళ్లిపోయారు.

సాక్ష్యాధారాల ధ్వంసం.. పోలీసుల అదుపులో నిందితులు:

హత్య అనంతరం నిందితులు ఇంట్లోని రక్తపు మరకలను శుభ్రం చేశారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రక్తపు మరకలున్న దుస్తులు, ఇతర వస్తువులను సంచిలో వేసుకుని వరంగల్‌కు పరారయ్యారు. శుక్రవారం వారు తిరిగి మల్లంపల్లి ప్రాంతానికి చేరుకోగా, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.

పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో వారి నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, గుడ్డలు, గోనె సంచులు కుట్టేందుకు వాడిన కటింగ్ ప్లేయర్, రక్తపు మరకలున్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించి ఆధారాలు సేకరించిన పోలీసు బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

చదువుకున్న యువతకు ఆదర్శం..

పుట్టగొడుగుల సాగుతో స్వయం ఉపాధికి బాటలు!
ఉద్యోగంతో పాటు ఆధునిక వ్యవసాయం..
- చిన్ననాటి స్నేహితుల వినూత్న ప్రయత్నం



భిక్కూర్, నవంబర్ 7 విజన్ ఆంధ్ర: ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాలపైనే ఆధారపడకుండా వ్యవసాయ రంగంలోనూ నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటూ స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు జంగబోయిన రామచంద్రం, బుడ్డ అంజనేయులు పుట్టగొడుగుల (మష్రూమ్) సాగును చేపట్టి చదువుకున్న యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

జంగబోయిన రామచంద్రం ప్రముఖ బహుళజాతి సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో పుట్టగొడుగుల సాగుకు శ్రీకారం చుట్టారు. ఉద్యోగంతో పాటు వ్యవసాయంపై మక్కువతో ఆధునిక సాగు పద్ధతులను ఆచరణలో పెడుతూ వినూత్న ప్రయత్నానికి నాంది పలికారు. అదేవిధంగా ఆయన చిన్ననాటి స్నేహితుడు బుడ్డ అంజనేయులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.కామ్ పూర్తి చేశారు. వ్యవసాయంపై ఆసక్తితో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పుట్టగొడుగుల సాగుపై ప్రత్యేక శిక్షణ పొందారు. శాస్త్రీయ సాగు విధానాలు, నాణ్యమైన ఉత్పత్తి, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకున్నారు.

ఇద్దరూ తమ విద్య, వృత్తి అనుభవం, వ్యవసాయంపై ఉన్న ఆసక్తిని సమన్వయం చేసుకుంటూ రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో పుట్టగొడుగుల సాగును అభివృద్ధి చేస్తున్నారు. తక్కువ స్థలంలోనే శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తమ ప్రయత్నం ద్వారా చాటిచెబుతున్నారు.

ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయం వృథా చేసుకోకుండా, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని యువతకు సూచిస్తున్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతతో పాటు రైతులు కూడా పుట్టగొడుగుల సాగుపై ఆసక్తి పెంచుకోవాలని, సరైన శిక్షణతో వ్యవసాయాన్ని అదనపు ఆదాయ వనరుగా మలుచుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉద్యోగం చేస్తూనే వ్యవసాయంలో రాణించవచ్చని నిరూపిస్తూ, ఆధునిక సాగు పద్ధతులతో స్వయం ఉపాధికి కొత్త దారులు చూపుతున్న ఈ ఇద్దరు స్నేహితుల ప్రయత్నం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది. పుట్టగొడుగుల సాగుపై ఆసక్తి ఉన్నవారు ఈ ఫోన్ నెంబర్లకు 98 66 786897,7674882280 సంప్రదించవచ్చు

ప్రభుత్వ భూముల అమ్మకాల పైన బహిరంగ చర్చకు తాను సిద్ధం

దమ్ముంటే కృష్ణారావు తను చేసిన ఆరోపణలపై నిలబడాలి, టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్,

నవంబర్ 7 (మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములను అమ్ముకుంటుందన్న కూకట్పల్లి శాసనసభ్యుడు విమర్శలను టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తిప్పి కొట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పైనా, ప్రభుత్వ భూముల అమ్మకాల పైన బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. దమ్ముంటే కృష్ణారావు తను చేసిన ఆరోపణలపై నిలబడాలంటూ ఆయన చాలెంజ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములను అమ్ముకుంటోశీదంటూ కూకట్పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు శుక్రవారం చేసిన ఆరోపణలపై రమేష్ తీవ్రంగా స్పందించారు ఈ విషయమై శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ కృష్ణారావు విమర్శలను తిప్పి కొట్టారు ముఖ్యమంత్రి పై విమర్శలు చేసేటప్పుడు నోరు సంభాళిశీచుకుని మాట్లాడాలని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తోందన్నారు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కృష్ణారావు ఇతర టిఆర్ఎస్ నాయకులు నోటికి



వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు బంగారు తెలంగాణ అంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పులు రాష్ట్రం నెత్తిన పెట్టి పోయిందన్నారు. చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అక్రమ నిర్మాణాలకు కృష్ణారావు, అతని అనుచరులే ఆద్యులని రమేష్ ధ్వజమెత్తారు కేవలం హౌసింగ్ బోర్డ్ అభివృద్ధికి తాను 2 వేలకోట్ల రూపాయలు వెచ్చించానని కృష్ణారావు చెప్పడాన్ని రమేష్ ప్రశ్నించారు దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమన్నారు కెపిహెచ్బి కాలనీలో ఒక స్కూలు ఒక ఆసుపత్రి కూడా కట్టలేక గత ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. స్కూల్ కోసం తెచ్చిన స్టీల్ సైతం టిఆర్ఎస్ నాయకులు అమ్ముకున్నారని రమేష్ ధ్వజమెత్తారు ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన కృష్ణారావు కూకట్పల్లికి ల్యాండ్ మార్క్ గా తను ఏం చేశాడో చూపించాలన్నారు. తన 12 ఏళ్ల హయాంలో పేద ప్రజల కోసం కృష్ణారావు ఎన్ని ఇళ్లు కట్టించాడో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రమేష్ పేర్కొన్నారు ఐటీ, పారిశ్రామిక, ఇతర ఉత్పాదకరంగాల్లో రాష్ట్రం ముందంజ వేసింది అన్నారు ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో కరువు వస్తే దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టి టిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారిని మోసం చేయాలని చూస్తున్నారన్నారు కరువు నివారణ కోసం తాగునీరు సాగునీరు ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో కలిసి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డ్ లో 11 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని 400 ఇళ్ల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని రెండో విడతలో మరో మూడు వేల ఇళ్ళ నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని రమేష్ తెలిపారు. తాను, అధికారులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి డివిజన్లో ప్రతిరోజు పర్యటిస్తున్నామని పేద ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని రమేష్ పేర్కొన్నారు.